క్లుప్తంగా

మెరుగైన సేవలందించాలి

కర్లపాలెం: సమస్యలతో సచివాలయాలకు వచ్చే గ్రామస్తులకు మెరుగైన సేవలందించాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. కర్లపాలెం ఎంపీడీవో శనివారం పెదగొల్లపాలెంలోని గ్రామ సచివాలయంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని సమ్మెటవారిపాలెంలోని గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

గణితంపై ఇష్టం పెంచుకోవాలి



రేపల్లె రూరల్: విద్యార్థులు గణితంపట్ల మక్కువ పెంచుకోవాలని భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి అన్నారు. డిసెంబర్ 22న గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని భాష్యం స్కూలులో శనివారం నిర్వహించిన గణిత ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జోనల్ ఇన్‌ఛార్జ్ హృదయరాజ్, హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

రేపల్లె రూరల్: గ్రామాల పురోభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీఓ ఎం.శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆమె మాట్లాడారు. పంచాయతీల పరిధిలోని గ్రామాలలో నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామంలో ప్రజలకు తాగునీరు నిరంతరం సరఫరా అయ్యేలా చర్యలు పర్యవేక్షించాలన్నారు. అనంతరం అజెండాలోని అంశాలను ఆమోదించి, వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఎంపీపీ పెనుమాల సునీల, ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మి, పీతా వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని రిక్షా కార్మికుడు మృతి

ఖాజీపాలెం(కర్లపాలెం): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ రిక్షా కార్మికుడు మృతిచెందిన సంఘటన పిట్టలవానిపాలెం మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. చందోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్లపాలెం మండలంలోని దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన కుంచాల శివారెడ్డి(60) రిక్షా కార్మికునిగా జీవనం సాగిస్తున్నాడు. శివారెడ్డి శుక్రవారం రాత్రి ఖాజీపాలెం బస్టాండ్ ముందు రిక్షాపై పడుకుని నిద్రిస్తుండగా శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీ కొనటంతో మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చందోలు ఎస్‌ఐ ఆర్.స్వామిశ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



రేపల్లె రూరల్: క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని రామకృష్ణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కుర్రా అవర్ణ అన్నారు. పట్టణంలోని రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూలులో శనివారం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. విద్యార్థి దశ నుంచి క్రీస్తు అనుసరించిన శాంతి, కరుణ, త్యాగనిరతిలను అలవరుచుకోవాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో క్రీస్తు జీవిత వృత్తాంతాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యడవల్లిలో రెవెన్యూ సదస్సు

చుండూరు(వేమూరు): మండలంలోని యడ్లపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో రైతులు 27 అర్జీలు అందజేశారని, వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దారు నాగరాజు తెలిపారు. గ్రామ సర్పంచ్ ముంతాజీ, డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదపులివర్రు(భట్టిప్రోలు): గ్రామాల్లో రైతులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈసదస్సులో 9 అర్జీ వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఓ జి. మీరయ్య, ఆర్‌ఐ ఫణికుమార్, వీఆర్వోలు, అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ నెహ్రూ అన్నారు. అమర్తలూరు మండలం గోవాడ గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సు శనివారం నిర్వహించారు. 16 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్

- వైఎస్సార్ సీపీ రేపల్లె సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్
- రేపల్లెలో మెగా రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- వాడవాడలా ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రేపల్లెలో రక్తదానం చేస్తున్న వేమూరు సమన్వయ కర్త వరికూటి అశోక్ బాబు, పక్కన డాక్టర్ ఈవూరు గణేష్



బాపట్లలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూధన్‌రెడ్డి

చెరుకుపల్లి: సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల ప్రదాత అని, ఆయన హయాంలో రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారిందని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈవూరి గణేష్ ఆధ్వర్యంలో రేపల్లె రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో గుళ్లపల్లి ఈఎస్‌ఆర్ హాస్పటల్‌లో డాక్టర్ ఈవూరు కేశవతి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 150మందికి పైగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు సందర్శించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకంలో అనేక వ్యాధులు చేర్చి వారికి చికిత్స అందించి ప్రాణాలు కాపాడారని కొనియాడారు. ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, కామినని కోటేశ్వరరావు, యార్లగడ్డ మధన్, కాటూరి వెంకట శివ, పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు వంగరు భాను ప్రసాద్, దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, ఉల్లంగుంట శ్రీరాం మూర్తి, రెడ్ క్రాస్ సిబ్బంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపల్లెలో...

రేపల్లె రూరల్: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రేపల్లె బస్టాండ్ బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచారు. తొలుత ఇసుకపల్లి నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వవైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.18వవార్డు అరుంధతీ నగర్‌లో కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు యార్లగడ్డ మదన్‌మోహన్, బొర్రా శ్రీనివాసరావు, కరేటి శేషగిరి, మేడికొండ అనిల్, కాటూరు శివనాగబాబు, చిత్రాల ఓబేదు, చిమటా బాలాజీ, కేవీ కృష్ణారెడ్డి, చదలవాడ శ్రీనివాసరావు, నీలా నాంచారయ్య, అబ్దుల్ ఖుద్దూష్, పట్టెం శ్రీనివాసరావు, లియాకత్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో...

కర్లపాలెం: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా శనివారం కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, సర్పంచ్‌లు దేవరకొండ అంకమ్మ, మల్లెల వెంకటేశ్వర్లు, యల్లావుల సురేష్ రాఘవ్, అక్కల శ్రీనివాస రెడ్డి, దబ్బుకూటి ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యుడు షేక్ ఆసిఫ్ అలీ, పార్టీ నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, చిక్కాల సాగర్, పులుగు మునిరెడ్డి, కాగిత ఆనందబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, మీరయ్య, కేసాని వరప్రసాద్, జాకీర్ హుస్సేన్, సమ్మట వెంకటేశ్వరెడ్డి, మనోహర్, షంషీర్, ఇమ్రాన్, గరిగంటి కిరణ్ పాల్గొన్నారు.



బాపట్ల పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్‌చేస్తున్న పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు

కారుమూరు, పేటేరుల్లో...

రేపల్లె రూరల్: పేదల అభ్యున్నతికై నిరంతరం పరితపించే నాయకుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రాత్రి మండలంలోని కారుమూరు, పేటేరు గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించటమే కాకుండా వాటిని నూరుశాతం అమలుచేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కాటూరి శివనాగబాబు, చిమటా బాలాజీ, మేడికొండ అనిల్, సురేష్, నాంచారయ్య, పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ..

నగరం: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రమైన నగరంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి, పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.నాయకులు ఎన్.కోటేశ్వరావు, ఉప్పాల వెంకటేశ్వరావు, పాగోలు వెంకటేశ్వరావు, లుక్కా బాపనయ్య, ప్రేమ్ సుధాకర్, సునీల్, నాగేశ్వరావు, ఖాదర్‌వలి పాల్గొన్నారు.

వలివేరులో...

చుండూరు(వేమూరు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు చుండూరు మండలం వలివేరులో శనివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎంపీటీసీ దాట్ల మోహన్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ అమర్తలూరు ప్రవీణ్, పాలకేంద్రం ప్రెసిడెంట్ ఈమని శ్రీనివాసరెడ్డి, చీడేపూడి సాంబిరెడ్డి, చీడేపూడి రవీంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

భట్టిప్రోలు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని రాబోయే రోజుల్లో మళ్లీ సీఎంగా జగన్ పగ్గాలు చేపట్టడం ఖాయమని వైఎస్సార్ సీపీ వేమూరు సమన్వయ కర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మ దినోత్సవాన్ని శుక్రవారం రాత్రి ముందస్తుగా భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీ పరిధిలోని వేమవరం గ్రామంలో ఉప సర్పంచ్ జంగం వాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వయంగా తినిపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు (నాని), రాచూరు ఉప సర్పంచ్ చిలకా రత్నబాబు, పార్టీ నాయకులు పడమటి శ్రీనివాసరావు, మోర్ల సత్యన్నారాయణ (బాబు), గోవర్ధనగిరి పెద్దబుజ్జి, రావు చంద్రశేఖరరావు, బొల్లెద్దు ప్రతాప్, జస్వంత్‌రాజ్, జల్లి జోషికాంత్, వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం(చిన్నారి), వేల్పూరి నాగేశ్వరరావు, నబీ, పులివర్తి సుధాకర్, కనపర్తి నాంచారయ్య, బొర్రా శ్రీనివాసరావు (చిట్టిబాబు), బేతాళ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పెదపులివర్రులో క్షీరాభిషేకం..

మండలంలోని పెదపులివర్రు గ్రామంలో శనివారం మాజీ సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు కె.గోపి, కె.నాగరాజు, పున్నారావు, బుల్లియ్య, వాకా మధు, జిలుగు పూర్ణ చంద్రరరావు, శొంటి శ్రీను, ఎన్. పోతురాజు, జంపని భీమయ్య, వాకా కరమ్ చంద్, బేతాళ సామియేలు పాల్గొన్నారు. అదేవిధంగా భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త వరికూటి అశోక్‌బాబు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తలకొల యలమంద, కంభం ఫకీర్, కనపర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు వైఎస్ జగన్

బాపట్లటౌన్: పేదల అభ్యున్నతికోసం అహర్నిశలు శ్రమించే ప్రజా నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పార్టీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్‌చేసి పార్టీ నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఏరియా వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాగిత సుధీర్‌బాబు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ వైఎస్ జగన్ తు.చ తప్పకుండా అమలుచేశారన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గవిని కృష్ణమూర్తి, జిల్లా ప్రచార కార్యదర్శి వడ్డిముక్కల డేవిడ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జోగి రాజా, జిల్లా దివ్యాంగులసంఘం అధ్యక్షులు చల్లా రామయ్య, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, గొర్రుముచ్చు పుష్పరాజ్యం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చల్లా రామయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని చీలురోడ్డు సెంటరో‌లో వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం 100 పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూల్పూరు, యడవూరుల్లో..

అమర్తలూరు(వేమూరు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని పేదలందరికీ లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. అమర్తలూరు మండలంలోని మూల్పూరు, యడవూరు గ్రామాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, బుల్లియ్య, ప్రతాప్, స్వప్న మిత్ర, కరేటి శివనాగేశ్వరరావు, మైలా వెంకట్రావు(నాని), తొలిసూరి శ్రీనివాసరావు, కుర్రా గోపాలరావు, యల్లవుల వెంకట్రావు, కనగాల శ్రీనువాసరావు, ఆలపాటి సుబ్బారావు, ఇంటూరు ఏసోబు, పుసులూరు చినబాబు, సిద్దెల ప్రవీణ్ పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమం

చెరుకుపల్లి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి పేదవాడూ సంతోషంగా ఉండేవారని అటువంటి మంచి పాలన అందించిన జగనన్న వందేళ్లు జీవించాలని పార్టీ రేపల్లె సమన్వయ కర్త డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చెరుకుపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాల ద్వారా సంతోషంగా ఉండేవారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరూ సంతోషంగా లేరన్నారు. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి మొక్కులు నాటారు. ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, యార్లగడ్డ మదన్, బొర్రా శ్రీనివాసరావు, కాటూరి శివ, చిత్రాల ఓబేద్, చిమటా బాలాజీ, కామినేని కోటేశ్వరరావు, ఏమినేని సుబ్బారావు, దొంతిబోయిన వెకటేశ్వరరెడ్డి, బట్టు సుబ్బారావు, రామకృష్ణ, బాపనియ్యా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్ జగన్

చందోలు(కర్లపాలెం): రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పెన్నిధిగా నిలిచారని వైఎస్సార్ సీపీ పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు ఉయ్యూరి శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చందోలు గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఉయ్యూరి శ్రీనివాసరెడ్డి, దెందుకూరి సీతారామరాజులు కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చందోలు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు అహ్మద్ హుస్సేన్, ఎస్‌కే బాజీ, ఏట్ర అశ్వనీ రెడ్డి, మండే విజయ్‌కుమార్, మునీర్, అక్కల నాగిరెడ్డి, కుంటం ప్రసన్నరాజు, దొంతిరెడ్డి కోటిరెడ్డి, మౌలాలీ, అమీద్‌ఖాన్, సీతయ్య, యోహాను, వెంకటశివారెడ్డి, వీరయ్య, సురేష్‌బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



చెరుకుపల్లిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రేపల్లె సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్



చీలురోడ్డు సెంటర్‌లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చల్లా రామయ్య, నాయకులు



పెదపులివర్రులో మాజీ సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ లలిత కుమారి



నగరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కర్లపాలెంలో కేక్ కట్ చేస్తున్న మండల అధ్యక్షుడు ఏడుకొండలు ఏఎంసీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి



మూల్పూరులో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వరికూటి అశోక్‌బాబు



పేటేరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఈవూరు గణేష్



చందోలులో పండ్లు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ సీతారామరాజు

రైతు బాంధవుడు వైఎస్ జగన్

బాపట్లటౌన్: రైతుల అభ్యున్నతికోసం అహర్నిశలు శ్రమించి రైతుబాంధవుడిగా పేరుతెచ్చుకున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలంలోని కొత్తపాలెం, పరిశావారిపాలెం, మంతెనవారిపాలెం, కర్లపాలెం సెంటర్, ఎంవిరాజుపాలెం, తుమ్మలపల్లి, పట్టణంలోని చీలురోడ్డుసెంటర్, అంబేడ్కర్ సర్కిల్, మండలంలోని బేతపూడి గ్రామాల్లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గాదె మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి విశేష కృషిచేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొని దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికోసం సచివాలయ వ్యవస్థను తీసుకొని పరిపాలను ప్రజల ముంగిటకే తెచ్చిన ఘనుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కుంచాల వీరరాఘవరెడ్డి, మారుబోయిన శ్రీనివాసరెడ్డి, దేగల రవిరెడ్డి, నాని పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలపై ఆంక్షలు సరికాదు

కొల్లూరు: శాంతియుత వాతావరణంలో జరుగుతున్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలపై ఆంక్షలు విధించడం సమంజసం కాదని వైఎస్సార్ సీపీ వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శనివారం రాత్రి కొల్లూరు బస్టాండ్ సెంటర్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా భారీగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి ఆయన కేక్ కట్ చేశారు. ఊరూరా పుట్టగొడుగుల్లా వెలసిన మద్యం బెల్టు దుకాణాలు, పేకాటలు, కోడిపందేలు అరికట్టాలని, ఉచిత ఇసుకలో చోటుచేసుకుంటున్న అక్రమాలపై పోలీసులు దృష్టి సారించి ప్రజలకు మేలు చేస్తే మంచిదని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని, ధైర్యంగా కూటమి నేతల అక్రమాలను నిలదీయాలని సూచించారు. తొలుత ఆయన కేక్‌ను కట్ చేశారు. స్థానిక నాయకులు ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆవులవారిపాలెం శివారు క్రీస్తులంకలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో వరికూటి పాల్గొన్నారు. కొల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, బుల్లా నవరత్నం, మాజీ సర్పంచ్‌లు కట్టుపల్లి సోమయ్య, తోట రామలింగయ్య, వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు గడ్డేటి సురేంద్ర, నాయకులు సుగ్గున మల్లేశ్వరరావు, కూచిపూడి మోషే, బిట్రగుంట సత్యనారాయణ, చిలకా ప్రకాశం, గాజుల శ్రీనివాసరావు, ఆళ్లమూడి మధు, గరిక రమేష్, చల్లంచర్ల కనకదుర్గ, మార్బూరి గోపి, మేకతోటి ఏలియ్య, ఈమని శంకర్, దాసరి ఏకోబు, సవరాల నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి


అమర్తలూరు(వేమూరు): గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథికి వినత పత్రం అందజేశారు. వేమూరు నియోజక వర్గంలోని అమర్తలూరు మండలంలోని కూచిపూడి లాకు సెంటరులోని ఇరిగేషన్ కార్యాలయంలో పశ్చిమ కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమానికి హాజరైన మంత్రికి ఈ మేరకు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి వారికి తెలిపారు. మంత్రివెంట ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు ఉన్నారు.



మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేసిన గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది

ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు

కొల్లూరు: ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు గాయాలపాలైన సంఘటన మండలంలోని దోనేపూడి శివారు కోటిపల్లిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మంగళగిరి మండలం చిర్రావూరుకు చెందిన తోట కృష్ణారావు తన కుమార్తె కోటేశ్వరమ్మను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని కృష్ణా జిల్లా అవనిగడ్డ వెళుతున్నాడు. తన ఎదురుగా వెళుతున్న వాహనాన్ని అధిగమించే క్రమంలో రేపల్లె వైపు నుంచి ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టారు. ప్రమాదంలో కృష్ణారావు తీవ్ర గాయాలకు గురవ్వగా, అతని కుమార్తె, రేపల్లెకు చెందిన మరో ద్విచక్ర వాహనదారుడు స్వల్ప గాయాల బారిన పడ్డారు. స్థానికులు కృష్ణారావు, అతని కుమార్తెను 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, రేపల్లెకు చెందిన వ్యక్తి తన స్నేహితుల సాయంతో రేపల్లె వైద్యశాలకు వెళ్లాడు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
బాపట్ల డివిజన్
95055 07638 (బాపట్ల)
90102 23706 (వేమూరు, రేపల్లె)
Office mail : sakshigntadvt@gmail.com